క్లుప్తంగా

దళారులను ఆశ్రయించొద్దు



మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజని

హుస్నాబాద్: రైతులు దళారులను ఆశ్రయించొద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని అన్నారు. మార్కెట్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు మార్కెట్‌కు రూ.2.50కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, మార్కెట్ కార్యదర్శి సుజన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ జగదీష్

మద్దూరు(హుస్నాబాద్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఐ జగదీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఏటీఎం కార్డు, పిన్ నెంబర్‌లు ఇవ్వకూడదన్నారు. బాల్య వివాహాలు చేసినా.. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన అలాంటివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు మహేందర్, రవి, క్రాంతి, పాల్గొన్నారు.

జనగామ టికెట్ కేటాయించాలి



మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

చేర్యాల(సిద్దిపేట): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం కుమారుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో తన అనుచరులతో నిర్వహించిన సమావేశంలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తన తండ్రి కాంగ్రెస్ వీడి ఎమ్మెల్సీ హోదాలో 2014లో టీఆర్‌ఎస్‌లో చేరాడని, ఆ సమయంలో ఇచ్చిన మాటప్రకారం ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదన్నారు. పార్టీకి విధేయులుగా పని చేసిన తమ కుటుంబానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ టికెట్ కేటాయించి న్యాయం చేయాలని కేసీఆర్‌ను కోరారు. నాయకులు కృష్ణారెడ్డి, శ్రీశైలం, యాకూబ్, భిక్షపతి, అబ్దుల్ ముజీబ్, రమేష్, వేణు, నరేందర్, రవి, ఇంద్రసేనారెడ్డి, సంజీవరెడ్డి, సాయికిరణ్ పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): జనగామ ఎమ్మెల్యే టికెట్ స్థానికుడిని, బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకే టికెట్ ఇవ్వాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ జెడ్పీటీసీ జల్లి సిద్దియ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పని చేస్తున్నానని అన్నారు. టికెట్ కేటాయిస్తే ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే సీటును కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇస్తానని అన్నారు. కార్యక్రమంలో బండి చంద్రయ్య, తాజ్ మహ్మద్, హైమద్‌అలీ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మద్దూరు(హుస్నాబాద్): శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దూల్మిట్ట మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఉన్న వసతులు, సౌకర్యాలపై స్థానిక బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పవిత్రోత్సవాలు సంపూర్ణం

వర్గల్(గజ్వేల్): నాచగిరి లక్ష్మీనృసింహ క్షేత్రంలో నాలుగు రోజులపాటు కొనసాగిన పవిత్రోత్సవాలు మంగళవారం మహా పూర్ణాహుతితో ముగిశాయి. ఉదయం అర్చక వేదపండితులు స్వామివారికి విశేషాభిషేకాలు చేశారు. గర్భగుడిలో కొలువుదీరిన స్వామి వారిని పూలమాలికలతో అలంకరించారు. ప్రబంధ పారాయణ పూజలు చేశారు. యాగశాలలో మహా పూర్ణాహుతి నిర్వహించారు. పవిత్ర అవరోహణం చేశారు. మూర్తి కుంభ ప్రోక్షణ జరిపారు. వేడుకలలో ఆలయ ఈఓ అన్నపూర్ణ పాల్గొని పర్యవేక్షించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు.

నేత్రపర్వంగా శ్రవణ నక్షత్ర మహోత్సవం



వేంకటేశ్వరుడు



సామూహిక లక్ష నామార్చనలో వేదవిద్యార్థులు

వర్గల్(గజ్వేల్): సుప్రసిద్ధ వర్గల్ విద్యా సరస్వతీ క్షేత్రంలోని వేంకటేశ్వరాలయంలో మంగళవారం శ్రవణ నక్షత్ర మహోత్సవం జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర సిద్ధాంతి పర్యవేక్షణలో వేదపండితులు శనగల నాగరాజుశర్మ బృందం తెల్లవారుజాము స్వామికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుడికి అలంకార సేవ చేశారు. శ్రీవారిని వేదపండితులు, వేదవిద్యార్థులు లక్షనామార్చనతో సేవించారు. నేత్రపర్వంగా సాగిన మహోత్సవంలో భక్తులు పాల్గొని తరించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా వేంకటేశ్వరుడి కల్యాణం

కొండపాక(గజ్వేల్): మండలపరిధిలోని సిర్సనగండ్ల, కుకునూరుపల్లి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో మంగళవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని వైభవంగా కల్యాణాన్ని జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం అన్నదానం గావించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల



మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న కౌన్సిల్ సభ్యులు

సిద్దిపేటజోన్: వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్స్ అన్నారు. మంగళవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. స్వచ్ఛ సిద్దిపేటకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కౌన్సిల్ సభ్యులు లక్ష్మణ్, బ్రహ్మం, వినోద్ మాట్లాడుతూ అసెస్‌మెంట్ నమోదు విషయంలో అధికారులు సమగ్రమైన నివేదిక ఆధారంగా ఆస్తి పన్ను అమలు చేయాలన్నారు. కౌన్సిలర్ రియాజ్ మాట్లాడుతూ మైనార్టీలకు ప్రభుత్వం రూ.లక్ష అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అజెండా అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇటీవల అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన చైర్మన్ మంజులను సభ్యులు సన్మానించారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కనకరాజు, కమిషనర్ సంపత్, కౌన్సిలర్లు రేణుక, పూర్ణిమ, దీప్తి, శోభారాణి, బాల్‌లక్ష్మి, సంధ్య, కవిత, శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్, విఠోభ, వజీర్, అరవింద్, యోగి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారితకు కృషి

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

రాయపోలు(దుబ్బాక): మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి చేస్తోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహిళా సమాఖ్య సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో స్వయం సహాయక సంఘాలకు లోన్ రూ.5లక్షలు ఇచ్చేవారని, సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దన్నగా మారి రూ.20లక్షలకు పెంచారన్నారు. స్వయం సంవృద్ధి సాధించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతోందన్నారు. వడ్డీ సొమ్మును త్వరలో సంఘాల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. సీఏలకు వేతనాలు పెంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ యాదగిరి, సమాఖ్య సభ్యులు, ఏపీఎం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలి

కొమురవెల్లి(సిద్దిపేట): కొంతకాలంగా ట్రాన్స్‌ఫార్మర్ అధికలోడ్‌తో జంపర్ కొట్టివేస్తున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు రైతులు వాపోయారు. మంగళవారం తపాస్‌పల్లి మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న లోడ్ పెరిగి రోజుకు నాలుగు నుంచి ఐదు సార్లు జంపర్ కట్ అవుతోందని వాపోయారు. దీంతో సబ్‌స్టేషన్ నుంచి ఎల్‌సీ తీసుకోవాల్సి వస్తోందన్నారు.

బీసీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి

జేఏసీ నేతలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): బీసీలంతా రాజ్యాధికారం కోసం సమష్టి ఉద్యమాలకు సిద్ధం కావాలని బీసీ సంఘాల జేఏసీ నేత కాముల్ల ఐలయ్య, భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంఘ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రకారం 60 శాతం ఉన్న తమను రాజకీయ పార్టీలు అన్యాయమే చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదగాలంటే అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చట్ట సభలో అడుగు పెట్టాలంటే బ్యాలెట్‌తో సాధ్యమని గుర్తుచేశారు. మన ఓట్లు మనకే..మన సీట్లు మనకే అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు. వచ్చే నెల 5న గజ్వేల్‌లో బీసీ కులాల గర్జన సభ ఉంటోందన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మల్లేశం, ఏల్లేశం, భూమయ్య, రాజు, కరుణకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక: దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆత్మగౌరవ యాత్రలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి ముత్యంరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇక్కడ చేసిందేమి లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి తమ సత్తాచాటుతామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అనంతుల శ్రీనివాస్, యేసురెడ్డి, భరత్, తదితరులున్నారు.

ఆత్మీయ బంధం



శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

చిన్నకోడూరు(సిద్దిపేట): బియ్యపు గింజలతో తయారు చేసిన రాఖీలను మంగళవారం జెడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ.. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు పలవురికి రాఖీలు కట్టి ఆత్మీయం చాటారు. ముందస్తు ేడుకలు జరుపుకొన్నారు. మహిళలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు రాఖీలు కట్టారు.

లింగుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

మిరుదొడ్డి(దుబ్బాక): మండలంలోని లింగుపల్లిలో మల్లారెడ్డి, నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు.

31న రాఖీ పౌర్ణమి

మిరుదొడ్డి(దుబ్బాక): ఈ నెల 31న రాఖీ పౌర్ణమిను జరుపుకోవాలని అర్చకుడు విఠాల రాజపున్నయ్య శర్మ అన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాఖీలు కట్టవచ్చని పేర్కొన్నారు. యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాలు కూడా జరుపుకోవచ్చని తెలిపారు.

సీఎం గెలుపునకు ఏకగ్రీవ తీర్మానాలు



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

- ప్రతిపక్షాలకు డిపాజిట్లు దక్కవు
- రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: ఇక్కడి నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ముఖ్యమంత్రిని భారీ మెజార్టీతో గెలిపించే లక్ష్యంతో నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల నుంచి ఏకగ్రీవ తీర్మానాలు చేయనున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన ప్రాతినిత్యం వహించడం వల్ల గజ్వేల్ దేశంలోనే ప్రత్యేక నియోజకవర్గంగా గుర్తింపు పొందిందన్నారు. కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్, హార్టికల్చర్, ఫారెస్ట్రీ వర్శిటీ వంటి అభివృద్ధి పనులు, పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు, మున్సిపాలిటీల అభివృద్ధి, గ్రామాల్లో వసతుల కల్పనతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోయాయని చెప్పారు. కేసీఆర్‌కు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీని అందిస్తామన్నారు. బుధవారం నుంచి మండలాలవారీగా ఏకగ్రీవ తీర్మానాల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఏజెంట్లు ఉండటం కూడా కష్టమేనన్నారు. డిపాజిట్లు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్, వర్గల్ జెడ్పీటీసీలు మల్లేశం, బాలుయాదవ్, బీఆర్‌ఎస్ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు బెండె మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

కొండపాక(గజ్వేల్): దేశంలోనే గజ్వేల్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన సీఎంను భారీ మెజారిటీతో గెలిపించుకుందామంటూ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ కోరారు. కుకునూరుపల్లి నుంచి వివిధ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మంగళవారం 200 బైక్‌లతో జగదేవ్‌పూర్ మండలంలోని కొండపోచమ్మ తల్లి దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ ముడుపులు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని దేశం అబ్బురపడేలా చేసి చూపించారన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుతో నియోజకవర్గ రూపు రేఖలు మారిపోయాయన్నారు. కుకునూరుపల్లి మండల ఏర్పాటు కలను మంత్రి హరీశ్‌రావు సహకారంతో సీఎం నెరవేర్చిన రుణం తీర్చుకునే సమయం దగ్గర్లో ఉందన్నారు.

అభివృద్ధిని చూడలేకే విమర్శలు

హుస్నాబాద్: గౌరవెల్లి ప్రాజెక్టును సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వంద శాతం పూర్తి చేశారని, ఈ ప్రాజెక్టును తామే పూర్తి చేశామని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అనడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పొన్నం అబద్ధపు ప్రచారం చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సుమారు రూ.7వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడని పొన్నం.. ఎన్నికలు వస్తున్నాయని మాయ మాటలు చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, ఎంపీపీ లకావత్ మానస, న్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని

మాతృభాషను గౌరవించాలి



మాట్లాడుతున్న రాంచంద్రారెడ్డి

హుస్నాబాద్: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నల్లా రాం చంద్రారెడ్డి మాట్లా డుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు బూర్ల వెంకటేశ్వర్లు, కళాశాల తెలు గు అధ్యాపకుడు రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కర్ణాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ ఆదర్శనీయుడు

హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అన్నారు. ఆయన జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటాల వద్ద జిల్లా హాకీ స్పోర్ట్స్ అసోసియేషన్, కళాశాల, పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యా యులు, పోలీసులు తదితరులు నివాళులర్పించారు. విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. - సాక్షి, నెట్‌వర్క్



సిద్దిపేట జోన్: విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న పోలీస్ కమిషనర్ శ్వేత



చేర్యాల: నివాళులర్పిస్తున్న క్రీడాకారులు

దుబ్బాకలో ఎగిరేది బీజేపీ జెండానే

ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో మళ్లీ బీజేపీ జెండానే ఎగురుతుందని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు ధీమావ్యక్తం చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో నార్సింగ్ మండలం పెద్దతాండకు చెందిన 100 మంది ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం రఘునందన్‌రావు మాట్లాడుతూ.. ఎవరెన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం తమదే అన్నారు. పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాల్వ లింగం మాతృమూర్తి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న గన్నె బుచ్చిరెడ్డిని పరామర్శించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

దౌల్తాబాద్(దుబ్బాక): మండలంలోని దీపాయంపల్లిలో ఇటీవల మృతిచెందిన వీఆర్ఏ నగేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శించారు. పోసాన్‌పల్లిలో అనారోగ్యంతో మృతిచెందిన అబ్రమైన నరేష్ కుటుంబాన్ని ఓదార్చారు.

ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అడిషనల్ డీఆర్‌డీవో కౌసల్యదేవి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.ఈ సందర్భంగా మార్చి 2021నుంచి మార్చి 2023 వరకు చేపట్టిన తనిఖీల్లో అవకతవకలకు పాల్పడినట్లు తెలిపారు. అవకతవకలకు పాల్పడిన అధికారులకు రూ 48,606 లు రికవరీ చేసినట్లు అదే విధంగా రూ 46వేల ఫైన్ విధించినట్లు తెలిపారు. అనంతరం అడిషనల్ డీఆర్‌డీఓ కౌసల్యదేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్సు అధికారి ప్రభాకర్, ఏపీడీ సతీష్, క్వాలిటి కంట్రోల్ అధికారి సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో మంజుల, సూపరింటెండెంట్ రాం ప్రసాద్ పాల్గొన్నారు.

టార్గెట్‌బాల్ పోటీల్లో ‘గీతాంజలి’ ప్రతిభ

గజ్వేల్‌రూరల్: రాష్ట్రస్థాయి టార్గెట్‌బాల్ పోటీల్లో గజ్వేల్‌కు చెందిన గీతాంజలి ఒలింపియాడ్ విద్యార్థి జోయల్ శ్యామ్ ప్రతిభను చాటినట్లు పాఠశాల డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కవిత పేర్కొన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో అతడిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈనెల 26, 27వ తేదీల్లో వరంగల్‌లోని నర్సంపేటలో పోటీలు జరగ్గా సిద్దిపేట జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి జోయల్‌శ్యామ్ ఆ జట్టు తరఫున పాల్గొని సత్తా చాటాడని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ కిరణ్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ రోడ్డు పనులు పూర్తి చేయాలి

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లన్న ఆలయం నుంచి రాజీవ్ రహదారి వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు సురేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ నాయకులతో కలసి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పూర్తిగా కంకరతేలి ఉండటంతో నిత్యం మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దండ్యాల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోడుగాం కృష్ణారెడ్డి, గనెబోయిన శ్రీనివాస్, సనాది కరుణాకర్, బాబు పాల్గొన్నారు.

◆ పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్

ములుగు(గజ్వేల్): పేదలకు వరం సీఎం సహాయ నిధి అని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ములుగు పీఏసీఎస్ చైర్మన్ బట్టు అంజిరెడ్డి అన్నారు. మండలంలోని బహిలంపూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన వెంకటేష్‌కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాంరెడ్డి, నగేశ్, సత్తయ్య, శంకర్ పాల్గొన్నారు.

◆ ముందస్తు అరెస్టులు సరికాదు

కోహెడ(హుస్నాబాద్): మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘం చేపట్టిన సీఎం ప్రగతి భవన్ ముట్టడి నేపథ్యంలో మంగళవారం ఆ సంఘం మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సంఘం నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం అన్నారు. కార్యక్రమంలో బాలయ్య, నగేశ్, రవి, శ్రీనివాస్, బాబు తదితరులు ఉన్నారు.

◆ అధికారం దిశగా కృషి చేయాలి

కోహెడ(హుస్నాబాద్): రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా యువమోర్చా కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. మంగళవారం బీజేవైఎం మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే 90 రోజులు యువమోర్చా కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. గ్రామాలలో ప్రధాని మోదీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో కంది సత్యనారాయణగౌడ, జాలిగం రమేశ్, బండ సుమన్, రామస్వామి, రాజు, శ్రీకాంత్, అజయ్, ముంజ సాగర్‌గౌడ్, వేణు, సంజీవరెడ్డి, అఖిల్, దుర్గేశం పాల్గొన్నారు.

◆ వేతనాల పెంపుపై హర్షం

హుస్నాబాద్: తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగులకు పీఆర్‌సీ 2020 ఉత్తర్వుల ప్రకారం 30శాతం వేతనాలు పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా పట్టణ సాంస్కృతిక ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కళాకారుల పాలిట దేవుడితో సమానమన్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు తమకు కూడా పీఆర్‌ఎసీ పెంచి ఆదరణ చూపుతున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తిప్పర్తి శ్రీనివాసులు, గడిపె బాలయ్య, ముక్కెర సంపత్ కుమార్ ఉన్నారు.

◆ తెలుగు భాషను మరవద్దు

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు ఏ ప్రాంతంలో ఉన్నా తెలుగుభాషను మరవద్దని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ ఉమాశశి అన్నారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ లలిత వాణితో కలిసి ఆమె మాట్లాడారు. ప్రపంచంలోని అన్ని భాషలకు తెలుగుతో ముడిపడి ఉంటుందన్నారు. తెలుగు భాష విశిష్టత, గిడుగు రామ్మూర్తి కృషిని వివరించారు. అనంతరం విద్యార్థినులకు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుశాఖ అధ్యాపకులు డాక్టర్ అనిత, అధ్యాపకులు ఉమారాణి, దేవదాస్, విద్యార్థినులు పాల్గొన్నారు.

◆ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు ప్రభుత్వ భూమి

హుస్నాబాద్: తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాజెక్టుల కింద ముంపునకు గురైన అటవీ శాఖకు సంబంధించిన భూమికి బదులుగా ప్రభుత్వ భూమిని కేటాయిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గండిపెల్లిలో సర్వే నంబర్ 97/14లో 57 ఎకరాలు, కోహెడలో సర్వేనంబర్ 876లో గల 16.10 ఎకరాలు భూమిని ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కోసం కేటాయిస్తున్నట్లు చీఫ్ సెక్రటరీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

◆ సొసైటీల ఎన్నికలు నిర్వహించాలి

హుస్నాబాద్‌రూరల్: సిద్దిపేట జిల్లా గొర్ల పెంపకందారుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కురుమ యువచైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లో ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కిందట ఒక్కొక్క సొసైటీ నుంచి రూ.3000 డీడీలను తీసుకొని ఇప్పటి వరకు సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదన్నారు. అధికారులు గ్రామాల సహకార సంఘాలకు ఎన్నికలు జరిపి జిల్లా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలల కిందట రెండో విడత గొర్రెలు వస్తాయంటే అర్హులందరూ డీడీలు తీశారని, ఇప్పటి వరకు పంపిణీ చేయలేదన్నారు.

◆ అడిషనల్ కలెక్టర్‌కు వినతి

చేర్యాల(సిద్దిపేట): గత ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జాప్యం చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒగ్గ రాజు, నాయకులు ఎగ్బాల్, శ్రీరాములు పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడ, బందారంలో మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ వాసరి లింగారావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షుల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. దుద్దెడ అధ్యక్షుడు పంజా అఖిల్, ఉపాధ్యక్షుడు గాజుల పట్టి మధు, యూత్ అధ్యక్షుడు రాజు, గౌరవాధ్యక్షుడు శంభయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బందారం అధ్యక్షుడు గంగుల వెంకటేశం, ఉపాధ్యక్షుడు బట్ట రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వామిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పర్శరాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్, నాయకులు నూరొద్దిన్, చిరంజీవి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.